
నేటి దినపత్రిక
17 వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,3 ఆగస్టు 2024


## తోటపల్లి ఆర్అండ్‌బి రహదారిపై మంత్రి సారధికి విన్నపం



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగిరిపల్లి పెద్ద కొట్టాయి నుంచి చిన్నాగిరి పల్లి మీదగా తోటపల్లి వరకు ఆర్ అండ్ బి రహదారి గుంటలు పడి,అద్వానంగా ఉన్నందున ఆర్అండ్ బిఏఈతో కలిసి రోడ్ల దుస్థితి గురించి,ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు గురించి తోటపల్లి గొల్లంపల్లి సమీపం వరకు మైలవరం ఆర్ అండ్ బి డివిజన్ పరిధిలోని రోడ్లను తక్షణమే గ్రామాల పరిధిలో సిసిరోడ్డును, బీటీ రోడ్లను నిర్మించవలసినదిగా తోటపల్లి సర్పంచ్,నూజివీడు నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు సమాచార, పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధికి విన్నవించారు.

## పాలకొల్లు పట్టణ సిఐగా రజిని కుమార్



పాలకొల్లు,మేజర్ న్యూస్: పాలకొల్లు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్గా కోలా రజిని కుమార్ బాధ్యతలు స్వీకరించిన్నారు, గతంలో పాలకొల్లు పనిచేసి బదిలీపై వెళ్లి రాజమండ్రి సిసిఎస్ నుంచి తిరిగి పాలకొల్లు విధుల్లో చేరుతున్నట్లు తెలిసింది,

# వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనం

### – నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : మంత్రి పార్థసారది



**నూజివీడు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వసతి గృహంలో ఉండి చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందించాలని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తేచర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. నూజివీడు పట్టణంలో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహాన్ని మంత్రి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట చేసే ప్రదేశాలు, టాయిలెట్స్,బాలికలవిశ్రాంతి గదులను పరిశీలించారు. వసతి గృహం ఆవరణంలో పారిశుద్ధ్యాన్ని ,పరిసరాల ప్రాంతమంతా క్షున్నంగా పరిశీలించారు. బాలికలను ఒక్కొక్కరిని పలకరిస్తూ యోగ క్షేమాలు, వసతి గృహంలో వసతుల వివరాలు సమస్యలను మంత్రి సారథి అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగాబాలికలు త్రాగునీరు, టాయిలెట్స్ శుభ్రత,బెడ్రూంస్‌లోబెడ్స్,విద్యుత్ సమస్య,భోజనాల సమస్య లను సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం జారీచేసిననిబంధనల మేరకు మెనూను వసతి గృహాలలో తప్పనిసరిగా పాటించాలని,తాను మళ్ళీ ఆకస్మిక తనిఖీకి వస్తానని అప్పుడు కూడా ఇటువంటి ఫిర్యాదు అందితే కఠిన చర్యలు తీసుకుంటానని సిబ్బందినిమంత్రి హెచ్చరించారు. బాలికలకు కావలసిన ముఖ్యమైన వసతులు ఫ్యాన్లు తక్షణమే ఈ రోజే బిగించమని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలో బెడ్స్,టాయిలెట్స్, వంటశాల,త్రాగునీరు,శానిటేషన్, బిల్డింగ్మరంగులు,హాస్టల్ ఆవరణంలో ఆహ్లాద కరమైన గార్డెన్,త్రాగునీటి కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు పూర్తి చేస్తామని బాలికలకు మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి పార్థసారథి వెంట సాంఘిక సంక్షేమ అధికారిణి నాగరాణితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విమర్శలకు తావులేకుండా తూడు తొలగింపు పనులు



### – డ్రైనేజీ డివిజన్ ఇంజనీరింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లాలోని డ్రైయిన్స్‌లో 5.92 కోట్ల వ్యయం తో చేపట్టిన 35తూడు తొలగింపు పనులను విమర్శలకు తావులేని విధంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డ్రైనేజీ డివిజన్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై తూడు తొలగింపు పనులపై సమీక్షించారు.ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూఇటీవల జిల్లాలో అధిక వర్షాలు, వరదల కారణంగా పంట పొలాలు,నివాస ప్రాంతాలు పెద్ద ఎత్తున ముంపుకు గురయ్యా యన్నారు. ఇటువంటి పరిస్థితి పునరావతం కాకుండా నీటిపారుదల సాఫీగా సాగేలా డ్రైయిన్స్‌లో తూడు తొలగింపు పనులను విమర్శలకు తావులేని విధంగా,కంటికి కనిపించేంత స్పష్టంగా నిర్వహించాలన్నారు. అలాగే 64పూడికతీత పనులకు 3.02కోట్లు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. గునుపూడి సౌత్ డ్రైయిన్‌కారణంగా తాడేరు చుట్టుపక్కల ప్రాంతంలోని సుమారు 200 ఎకరాల మేర నీరు చేరుతుందని, పొలిమేరతిప్ప మీడియం డ్రైయిన్ కారణంగా బ్యాక్ వాటర్ వలన సుమారు 500 ఎకరాలలో నీరు చేరుతుందని, ఉప్పుటేరు – చిన్న కాపవరం వద్ద ఉప్పుటేరు ప్రారంభం నందు నీటి ప్రవాహానికి కిక్కిస అడ్డు తగులుతుందని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో ఈ.ఈ డ్రైయిన్స్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, డిఇలు జి. వినోద్ చంద్ర,కె.వరప్రసాద్, ఏఈఈలు పి.వెంకటేశ్వరరావు, ఖాదర్ వలీ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు పట్ల హర్షతిరేకాలు




**తణుకు,మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల ఇరగవరం మండల రేలంగి గ్రామంలో మండల అధ్యక్షులు బోస్ తాతపూడి ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్ రామ్,మంద కృష్ణమాదిగ, డాక్టర్‌బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి, స్వీట్స్ పంచారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అబ్బదాసరి లాజర్ మాట్లాడుతూ మందా కృష్ణ కృషితోనే వర్గీకరణసాధ్యమైందని,పిల్లల్నిబాగా చదివించాలి, చదివి స్తేనే వర్గీకరణకు అర్థం ఉంటుందన్నారు.ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలుసంబరాలుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోలేమాన్ అబ్బదాసరి, దిర్శిపో రమేష్, దిర్శిపో వంశీ ఏజర్ల పండు, మల్లిపూడిరాహుల్,దిర్శిపో వంశీ, పెసరగంటి భాస్కర్,ఆకుమర్తి చంద్రకాంత్, దిర్శిపో విజయ్,చీలి చందు,బాలం కార్తీక్, చదలవాడ సిద్దు, కందలి సుకేష్ ఎంఆర్‌పిఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** మండలంలోని ములగలంపల్లి గ్రామానికి చెందిన బల్లే రామకృష్ణకు కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదం జరిగినది.అయితేఎన్నికలలో గెలుపొంది మొదటిసారి ములగలంపల్లి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు బాధితుడు తనగోడు విన్నవించారు. కుటుంబ పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే రూ.10వేలు ఆర్థిక సహాయం అందిస్తానని మాట ఇచ్చారు. అయితే గురువారం రాత్రి బాధితు కుటుంబాన్ని తన ఇంటికి పిలిపించి మర్యాద చేసి రూ.10 వేలు ఎమ్మెల్యేతండ్రి చిర్రి.కృష్ణయ్య, బాలరాజు తనయుడు హర్షవర్ధన్‌బల్లే రామకృష్ణకు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని సాటుకున్నారు దీంతో బాధ్యత కుటుంబం తమరికి రుణపడి ఉంటామని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏలూరులో త్వరలో వందే భారత్ రైల్‌కు హాల్ట్



### – ఎంపీ మహేష్‌కు ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దేవేంద్ర హామీ

**న్యూఢిల్లీ /ఏలూరు,సూర్య బ్యూరో :** ఢిల్లీ రైల్ భవన్‌లో రైల్వే ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోచింగ్) దేవేంద్ర కుమార్‌ను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం కలుసుకున్నారు. ఏలూరు రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలు హాల్ట్ (నిలుపుదల) చేయాలనీ మరోసారి దేవేంద్ర కుమార్ ను కోరారు.వారు సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి, వీలైనంత త్వరలో ఏలూరులో వందే భారత్ రైల్ నిలుపుదల అయ్యేలా చూస్తాను అని దేవేంద్ర కుమార్ తెలియజేశారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. కాదా ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలల్లో ఆయన ఏలూరు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు రైల్వే ఉన్నతాధికారులను తరచుగా కలుస్తున్న విషయం తెలిసిందే.

# ఏలూరులో జిల్లా ఎస్పీ మోటారు సైకిల్ పై పర్యటన





### – ట్రాఫిక్ సమస్యలను అధ్యయనం చేసి ఆదేశాలు జారీ

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి పోలీస్ స్టేషన్లో రేఖా చిత్రాన్ని పరిశీలన చేశారు.

అనంతరం ఏలూరు పట్టణంలో మోటారు సైకిల్ నడుపుతూ సుడిగాలి పర్యటన చేసి వివిధ ప్రాంతాలలో అన్ని పురవీధులను పరిశీలన చేసి ట్రాఫిక్ నియంత్రణ కొరకు ఎక్కడెక్కడ పోలీస్ సిబ్బందిని నియమించాలి అనే విషయాలపై అధ్యయనం చేశారు.ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్ సెంటర్,ఆర్ఆర్ పేట,పవర్ పేట,ఏలూరు పాత బస్టాండ్, ఆదివారపుపేట, కండ్రిగూడెం తంగేళ్ళమూడి,అల్లూరి సీతా రామరాజు స్టేడియం,ఏలూరు న్యూ బస్టాండ్,శాంతి నగర్,ఏలూరు వన్ టౌను టూ టౌన్,3 టౌన్‌లో ఉన్న అన్ని ప్రాంతాలలో స్వయముగా మోటార్ సైకిల్ నడుపుకుంటూ ఎక్కడెక్కడ రద్దీ ప్రదేశాలు ఉన్నాయి ఎక్కడెక్కడ ట్రాఫిక్ సిబ్బంది నియమించాలనే విషయాలపై పరిశోధన చేసి అధికారులకు తగిన సూచనలు సలహాలు,ఆదేశాలు ఇచ్చారు.

జిల్లా ఎస్పీతో పాటు ఏలూరు మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ వి.తాత బాబు,ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె శ్రీనివాసరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ బి అది ప్రసాద్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పేద వాడి సొంతింటి కలను నిజం చేస్తాం





### – ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**పెదవేగి,మేజర్‌న్యూస్ :** ప్రతి పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేస్తామని, గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. 'మీకోసం మీచింతమనేని 'కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం పెదవేగి మండలంలోని రామసింగవరం,కూచింపుడి, న్యాయం పల్లి గ్రామాల్లో స్థానిక కూటమి నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. గ్రామస్థులతో సమావేశం అయిన ఎమ్మెల్యే ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో విద్యుత్ సరఫరా, డ్రెయిన్ల నిర్వహణ, అర్హులకు సైతం పెన్షన్లు అందని అనేక సమస్యలను ప్రజలు వివరించగా తక్షణమే వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత వైసిపి పాలనలో ట్రాన్స్ఫార్మర్‌ల మీద సైతం కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని వాటి పర్యవసానంగా నేడు అనేక గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్ ల ఏర్పాట్లు సరిగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వైసిపి నాయకులు దొంగ బిల్లులతో దొంగ ఫోటోలు పెట్టి ఇళ్ళ నిర్మాణం జరిగినట్లు తప్పుడు నివేదికలు చూపి ఒక్కో గ్రామంలో లక్షల రూపాయల ప్రజా ధనాన్ని దోచేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, సర్పంచ్ అడపా శ్రీను, ఎంపీటీసీ మాధవ, పార్టీ నాయకులు రామానుజం వెంకటేశ్వర రావు,గిత్త సత్యనారాయణ, పెద్దిన బాలకృష్ణ ,మాత్రపు ప్రకాష్ రావు,కొమ్మిన నాగేశ్వర రావు, కొమ్మిన సత్తి బాబు,బిజెపి నాయకులు ఉండవల్లి వెంకట రావు,ఇంచార్జీ తహసీల్దార్ భ్రమరాంబ,కార్యకర్తలు,పలు శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కొవ్వలి ఫౌండేషన్‌చే విద్యార్థికి నగదు సహాయం అందచేత



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** రాయపేటకు చెందిన కేసరి యోక్షిత్ బాబి గుంటూరు ఆర్‌విఆర్‌అండ్ జెసి ఇంజనీరింగ్ కాలేజీలో విద్యను అభ్యసిస్తున్నారు. కరోనా సమయంలో అతని తండ్రిని కోల్పోవడంతో అతని తల్లి టైలరింగ్ చేస్తూ జీవనం కొనాగిస్తున్నారు. తల్లి అనారోగ్యం కారణంగా ఆర్థిక ఇబ్బందుల పెరిగిపోవడం వల్ల కొవ్వలి ఫౌండేషన్ ను ఆశ్రయించగా, యోక్షిత్ హాస్టల్ ఫీజు నిమిత్తం ఈరోజు కొవ్వలి ఫౌండేషన్ రెండవ వార్షికోత్సవం సందర్భంగా 20 వేల రూపాయలు కొవ్వలి ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ నిమ్మకాయల నీలిమాదేవి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయన సోదరుడు కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు సుమారు రెండేళ్ల క్రితం ఇదే రోజున ఆయన కుమార్తె శ్రియ షణ్ముఖి పుట్టినరోజున కొవ్వలి ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు.విద్య, వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు వల్ల బాధపడుతున్న వారిని గుర్తించి ప్రతి నెల వ్యాధుల బారి నుండి కోలు కునేందుకు మందులు అందిస్తున్నామన్నారు. పెన్షన్ కూడా రాకుండా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ప్రతి నెల అవసరమైన నిత్యవసర సరుకులు ఇస్తున్నారు. నియోజకవర్గంలో కనీస అవసరాలకు కూడా ఇబ్బందులు పడే ఎంతో మందిని కొవ్వలి ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటూన్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సంకు భాస్కర్ నాయుడు, నంద్యాల బాబు,ఆరేటి వేణు,కోటిపల్లి బ్రహ్మానందం,గుగ్గిలపు బుజ్జి బాబు, కోటిపల్లి రాంబాబు, మల్లాడి మూర్తి,రేవు పద్మారావు, నంద రామకృష్ణ, అన్నంనీడి వాసు, అంద్రాజు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండలరావుపాలెంలో ఉద్రిక్తత

### – చేపల చెరువుల సొమ్ము కోసం జరిగే ధర్నాపై పోలీసుల ముందస్తు చర్యలు





**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి మండలం కొండలరావుపాలెంలో శుక్రవారం ఉదయంనుంచి టెన్షన్ వాతావరణం నెలకొంది. కొండలరావుపాలెంలోని దెందులూరు మాజీఎమ్మెల్యే కొరారు అబ్బయ్యచౌదరి ఇంటికి కోమటిలంక గ్రామస్తులు వస్తున్నారని. ఈ సమయంలో దాడిజరిగే ప్రమాదం ఉందనే సమాచారం రావడంతో జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ ఆదేశాలతో ఏలూరు డీఎస్పీ ఇశ్రీనివాసులు ఆధ్వర్యం లో పోలీసులు, ప్రత్యేక పోలీసు దళాలు 250మంది వరకు శుక్రవారం ఉదయం చేరుకుని ఎటువంటి ఘర్షణలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అయితే సాయంత్రం వరకు ఎవ్వరూ రాకపోయేసరికి 30మంది ప్రత్యేక పోలీసు దళాలు మినహా మిగిలిన పోలీసులు వెనుతిరిగి వెళ్ళిపోయారు. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. దెందులూరు నియోజకవర్గం పరిధిలోని ఏలూరు రూరల్ మండలం కోమటిలంక గ్రామంలో చేపల చెరువులకు సంబందించిన సొమ్ము అప్పటి ఎమ్మెల్యే కొరారు అబ్బయ్యచౌదరి ఇవ్వకుండా తన దగ్గరే పెట్టుకున్నారని. ఎన్నిసార్లు అడిగినా దాటవేత దోరణితో వ్యవహరిస్తున్నారని కోమటిలంక గ్రామస్తులు చెప్తున్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం విదేశాలకు వెళ్ళిన అబ్బయ్యచౌదరి గురువారం తిరిగొచ్చారు. ఆయన ఇంటికి వచ్చిన సమాచారంతో గ్రామస్తులు మూకుమ్మడిగా ఇంటికి వెళ్ళడానికి నిర్ణయించారు. విషయం తెలిసిన ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ ఆదేశాల మేరకు భారీ బందోబస్తును ఏర్పాటు చేయడంతో కోమటిలంక గ్రామస్తులు కొండలరావుపాలెం రాలేదని తెలుస్తోంది. అయితే ఇది నివురుగప్పిన నిప్పులా రాజుకుంటూనే ఉంది.

## వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో కొణిదల నీహారిక సందడి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో మెగాడాటర్ కొణిదల నిహారిక సందడి చేశారు. ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులు, తో సావిత్రి పేటకు చెందిన ఈద్ వంశీ దర్శకత్వంలో నిర్మితమైన చిత్ర ప్రమోషన్ లో భాగంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి ఆమె హాజరయ్యారు. యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే యువ దర్శకుడు వంశీ దర్శకత్వంలో యువత ప్రాధాన్యత చిత్రాన్ని తాను స్వయంగా నిర్మిస్తున్నట్టు నిహారిక పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమకు సహకరించి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాన్ని, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నా కూతురితో సమానమైన నిహారిక నిర్మాణ సారధ్యం వహించి తాడేపల్లిగూడెం వారికి ఛాన్స్ ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఇది మెగా ఫ్యామిలీ తాడేపల్లిగూడెంకి ఇచ్చిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రెటరీ కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలకొల్లు రూరల్ సీఐగా జి.శ్రీనివాస్



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పాలకొల్లు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా జి. శ్రీనివాస్ విధుల్లో చేరనున్నట్లు తెలిసింది,

ఈయన వేమవరం పట్టణ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేసే బదిలీపై పాలకొల్లు వస్తున్నారని సమాచారం,

సూర్య
పశ్చిమ గోదావరి
శనివారం,
3 ఆగస్టు 2024


## ఆపదలో ఉన్నవారికి చేద్దాం సహాయం : ఫోటోగ్రాఫర్స్



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** మండలంలోని బర్రింకలపాడు గ్రామానికి చెందినఫోటోగ్రాఫర్ తాటిబాలాజీ వరద బాధితులకు చేస్తున్న సహాయం మరువలేనిదనీ బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం వేలేరుపాడు మండలంలో తూర్పు మెట్ట,పడమటి మెట్ట,రెడ్డిగూడెం, రుద్రమకోట గుల్లవాయి వరద ముంపు గ్రామాలలో 150 కుటుంబాల వారికి కూరగాయలు, నిత్యవసర వస్తువులు, క్యాండిల్స్, బిస్కెట్ ప్యాకెట్స్ అందించి మానవత్వం చాటుకొన్నారు. బాలాజీ చేస్తున్న సేవకు జీలుగుమిల్లి మండలం ఫోటోగ్రాఫర్స్ చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ మణికె శ్రీను, తాటి భీమరాజు, జాన్ మోషే, డిజె ప్రవీణ్ కుమార్, ఏలూరు జిల్లా ఫోటోగ్రాఫీ పిఆర్ఓప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## డిపిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** డిపిఆర్‌టియు ఆగిరిపల్లి మండల శాఖఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో గల పలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు అడవినెక్కలం హైస్కూల్ డబ్బు నుండి ప్రారంభమై అడవినెక్కలం మెయిన్ జిల్లాహై స్కూల్,కనసనపల్లి యుపి ప్రైమరీ స్కూల్స్,సీతారాంపురం,ఈదర హై స్కూల్ హైస్కూల్, ఈదర్లోని మూడు ప్రైమరీ స్కూల్స్, బొద్దనపల్లి, శోభనాపురం తదితర పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌టియు రాష్ట్ర నాయకులు శివ నాగేంద్రం,జోజయ్య, గన్నవరం మండలం అధ్యక్షులు నాయక్, ఆగిరిపల్లి మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నాగరాజు, వంశీ వశిష్ట,గౌరవ అధ్యక్షులు బివిఎస్ లక్ష్మి, జిల్లా మహిళా కార్యదర్శి జి నాగలక్ష్మి, మండల అసోసియేట్ ప్రెసిడెంట్ యాలాద్రి, కోశాధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచస్థాయి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు

**– సమాచార,గృహ నిర్మాణ శాఖా మంత్రి పార్థసారథి**



**అగిరిపల్లి,మేజర్‌న్యూస్ :**ఉజ్వల భవిష్యత్తుకు అవసరమైన ప్రపంచస్థాయి నైపుణ్యాభివృద్ధి శిక్షణను నేటి యువతకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంప్రత్యేక కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నదని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. ఆగిరిపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాల విద్యార్ధినీ విద్యార్థులకు విద్యా కానుక పాఠ్య పుస్తకాలను మంత్రి అందించారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రం పారిశ్రామి కంగా అభివృద్ధి చెందాలంటే నైపుణ్యం కలిగిన మానవవనరులు అవసరమన్నారు. గత 5సంవత్సరాలలో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లేవన్నారు.రాష్ట్రంలోని యువతకు ప్రపంచస్థాయి నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించేందుకు రాష్ట్ర విద్య, ఐ.టి.శాఖ మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారని, త్వరలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలలో శిక్షణ అందించి యువతకు ఉజ్వల భవిష్యత్తు అందించనున్నారని మంత్రి చెప్పారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల స్థాయిని పెంచి, ప్రజలకు నమ్మకం కలిగేలే చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐఓ ప్రభాకర్, మండల విద్యా శాఖాధికారి సర్వేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ కె.యోహాన్, గ్రామ సర్పంచ్ బి. లక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఏటిగట్టును పరిశీలించిన ఆర్డీవో అంబరీష్



**నర్సాపురం,మేజర్‌న్యూస్:**వరదతగ్గుముఖంపట్టడంతో పట్టణంలోని ఏటిగట్టును ఆర్డిఓ అచ్యుత అంబరీష్ శుక్రవారం పరిశీలించారు. గత వారం రోజులుగా తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ప్రజల రాకపోకలు కూడా వరద కారణంగా నిలిపివేశారు. పొన్న పల్లి దగ్గర నుండి ఏటిగట్టు ప్రాంతాన్ని పూర్తిగాపరిశీలించారు.గతంలో పొన్నపల్లి సమీపంలో ఏటిగట్టు కోతకు గురికాగా ఆధునికరించారు.స్మశాన వాటిక వద్ద వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలతో ఆర్డిఓ మాట్లాడుతూ ఎటువంటి ప్రమాదంలేదని,అయినప్పటికీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఘనంగా పింగళి వెంకయ్య 148వ జయంతి వేడుకలు



దెందులూరు,మేజర్ న్యూస్: దెందులూరు బి.ఆర్ అండ్ డీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా జరుగుతున్నాయి. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 148వ జయంతి సందర్భంగా కళాశాల విద్యార్థులు జాతీయ జెండాలతో గ్రామంలోని తిరుగి అనంతరం మండల అధికారులు ఇంఛార్జి తాహసీల్దార్ ఆకునూరి ప్రియదర్శిని, మండల డెవలప్ మెంట్ అధికారి వి శ్రీలత, ఏఓ భీమరాజు,పోలీసు సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనాలని డాక్టర్ బి.ఆర్.అండి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులు, టీచర్స్ మాట్లాడుతూ జాతీయ జెండాను తయారుచేసిన పింగళి వెంకయ్య జయంతిని జరుపుకోవడం ఎంత సంతోషకరమని అన్నారు.కరస్పాండెంట్ నూకరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి చౌదరి పాల్గొన్నారు.

## ముర్రుపాలలో శిశువుకు అత్యధిక పోషకాలు



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ముర్రుపాలలో శిశువుకు అత్యధిక పోషకాలు లభిస్తాయని అంగనవాడి సూపర్వైజర్ ప్రసన్న తల్లులకు సూచించారు. మండలంలోని బొమ్మినంపాడు అంగనవాడి-1 సెంటర్లో తల్లిపాల వారోత్సవాలలో ఎంపీటీసీ దాసరి అరుణకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించుటవలన అనేక వ్యాధులను నివారించవచ్చునన్నారు. అంగనవాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం గర్భిణీలు,బాలింతలు వాడాలన్నారు.వైద్యసేవలు వినియోగించుకోవాలని,పిల్లలను క్రమం తప్పకుండా కేంద్రాలకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిస్వాతి,ఏఎన్ఎం జ్ఞానేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు కె.వి పద్మావతి,సిహెచ్ పుష్పకుమారి,జ్యోతి, ఉషా,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వండి

**– ఐసిడిఎస్,సిడిపిఓ తులసి విజ్ఞప్తి**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** తల్లిపాలు ఆవశ్యకతను ప్రతి ఒక్కరు అర్థం చేసుకొని పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలను తప్పనిసరిగా ఇవ్వాలని ఐసిడిఎస్. సిడిపిఓ తులసి సూచించారు. శుక్రవారం మండలంలోని దర్భగూడెం అంగన్వాడి కేంద్రం నందు సెక్టార్ సమావేశం లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాలలో ఉండే పోషక విలువలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ తులసి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డనుంచి 6 నెలలు వరకు తప్పనిసరిగా తల్లిపాలను అందించాలని సూచించారు. తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా గర్భిణీలకు సీమంతాలు, బాలింతలకు అన్నప్రాస లు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మ, అంగన్వాడి కార్యకర్తలు వి.లక్ష్మీదేవి, జి.సుందరి, ఎస్ ఝాన్సీ హెల్త్ వర్కర్స్ ఏఎన్ఎం లు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో కొత్తగా ఏర్పాటు అయిన స్కూల్ క్యాబినెట్



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం రూరల్ మండలం చినతాడేపల్లిలోని శ్రీ చైతన్య పాఠశాలయందు విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు.ముందుగాఎన్నికలప్రక్రియకు సంబంధించిన ప్రకటన, నామినేషన్ ప్రక్రియ, ఉపసంహరణ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం ఎన్నికలునిర్వహించగావాటిఫలితాలనుపాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రసాద్ తెలియజేశారు. మొత్తం 10 విభాగాలలో హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్, డిప్యూటీ హెడ్‌బాయ్,డిప్యూటీ హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, సాంస్కృతిక విభాగాల కెప్టెన్, మరియు మరో నాలుగో విభాగాలకు చెందిన కెప్టెన్లు ఇందులో ఎన్నిక కాబడ్డారు. హెడ్ బాయ్‌గా తొమ్మిదో తరగతికి చెందిన సిరాపు ఆశిష్, హెడ్ గర్ల్‌గా 9వ తరగతికి చెందిన భవ్య సహస్ర, ఎన్నికైనట్లు ప్రిన్సిపల్ ప్రసాద్ తెలియజేశారు. పాఠశాల డీన్ నాగార్జున,సిబ్యాచ్ ఇంచార్జ్ సత్యనారాయణ ఈ ఎన్నికల ప్రక్రియను ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో నిర్వహించారు.అనంతరం విజేతలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## నేడే గ్రామ దేవత బలుసులమ్మ అమ్మవారికి ఆషాడం సారె

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:**తాడేపల్లిగూడెంగ్రామదేవత బలుసులమ్మ అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా నేడు సారే అందించేందుకు నిర్వాహకులు కొట్టు అంజిబాబు నేతృత్వంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 9గంటల నుండి అమ్మవారిని అలంకరించి భక్తుల దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ వారు తెలియజేశారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు హర్షణీయం

**– ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ మాదిగ**

**నర్సాపురం,మేజర్ న్యూస్:** షెడ్యూల్ కులాల వర్గీకరణకు అనుకూలంగా దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సిర్రా వెంకట్రావు మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం తామస్ బ్రిడ్జి వద్ద ఉన్న అంబేద్కర్ భవన్‌నుండి తీన్మార్‌తో భారీ ర్యాలీనిర్వహించారు. అంబేద్కర్ సెంటరుకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి,కేకు కట్‌చేసి సంబరాలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి,తెన్నేటిసురేష్ మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల వర్గీకరణ సుదీర్ఘ పోరాటానికి న్యాయం జరిగిందని, సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిందని ఆనందం వ్యక్తం చేసారు. కొంతమంది స్వార్థపరులు వర్గీకరణ వ్యతిరేకించినప్పటికీ ఎస్సీ ఉపకులాల్లోని అసమానతలు గుర్తించి సుప్రీం కోర్టు తగిన తీర్పు ఇచ్చిందన్నారు.ఈ ప్రక్రియ వేగవంతానికి ప్రధాని నరేంద్ర మోదీ చూపిన చొరవఅమోఘమనిసంతోషంవ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో



ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు కారుమంచి జీవరత్నం మాదిగ, వంగలపూడి యస్సయ్య, కౌన్సిలర్ సిర్రా కాంతమ్మ, సిర్రా సూరిబాబు, ముసునూరి సోమరాజు, యర్రరపు రాజు, ఉల్లంపర్తి జయరాజు, మెట్టపల్లి సుందర్ సింగ్, తెన్నేటి సునీల్, కంకిపాటి ప్రసన్న కుమార్, ఆబోతు అర్పన్, తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు కాలవ నీటిమట్టం తగ్గించండి

**– ఇరిగేషన్ ఎస్సీని కోరిన ఎమ్మెల్యే బొలిశెట్టి**

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెం కొత్తూరు ఆరుగొలను గ్రామాల ఆయకట్టు వర్షపు నీటితో నేటికీ ముంపులో ఉందని ఏలూరు కాలువ నీటిమట్టం తగ్గించాలని ఇరిగేషన్ ఎస్సీని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌కోరారు.తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గురువారం నవాబుపాలెం సర్పంచ్ మద్దుకూరి ధనరాజు, కృష్ణయ్యపాలెం సర్పంచ్ బేతపూడి వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాదులతో కలిసి రైతులు వారి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల అవతల గట్టున రైల్వే ట్రాక్, ఇవతల ఏలూరు కెనాల్ నీటిమట్టం ఎక్కువగా ఉండటం వల్ల వర్షపు నీరు చేలలోంచి బయటకు వెళ్లడం లేదని దీనివల్ల 20 రోజులుగా పంట



నీటిమనక లోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ వెంటనే ఏలూరు కాలువ నీటిమట్టం తగ్గించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.

# యానాది కుటుంబాలకు మెరుగైన జీవన విధానం

**– అధికారులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశం**



**భీమవరం,మేజర్ న్యూస్:** స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హౌసింగ్, మున్సిపల్ కమిషనర్, తదితరులతో శుక్రవారం సమావేశమై జిల్లాలోని యానాది కుటుంబాలకు మెరుగైన జీవన విధానాన్ని కల్పించేందుకు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యానాదులు ఎక్కడ నివసిస్తున్న వారిని గుర్తించి గృహాలు లేని వారికి నమోదు చేయాలన్నారు. గురువారం భీమవరం లెప్రసీ కాలనీలో స్వయంగా పర్యటించడం జరిగిందని, ఇప్పటికే వాంబే గృహాలలో నివసిస్తున్న వారి గృహాల మరమ్మత్తులకు అవసరమైన ప్రతిపాదనలను తయారుచేసి అందజేయాలన్నారు. అలాగే ఇంకా ఇల్లు లేని వారిని గుర్తించే నమోదు చేయాలన్నారు. తాడేపల్లిగూడెంలోని జగన్నాథపురం, పాలకోడూరులోని మోగల్లు, వీరవాసరం ఎస్.టి కాలనీ, తదితర ప్రాంతాల్లో ఉన్న యానాది కుటుంబాలను గుర్తించి ఇప్పటివరకు ఇల్లు పొందని వారిని నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, భీమవరం మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం

**– బెంగళూరుకు 2 నూతన బస్సు సర్వీస్‌లు ప్రారంభించిన మంత్రి పార్థసారథి**

**నూజివీడు,మేజర్ న్యూస్:** నూజివీడు డిపో నుండి డిమాండ్ ఉన్న రూట్లలో అదనపు బస్సు సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యంతో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేస్తానని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. స్థానిక నూజివీడు బస్సు డిపోలో నూజివీడు నుండి బెంగళూరుకు 2 నూతన బస్సు సర్వీసులను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు నుండి హైదరాబాద్, వైజాగ్, శ్రీకాకుళం వంటి దూర ప్రాంతాలకు బస్సు సర్వీసులు కావాలని ప్రజలు కోరుతున్నారని, త్వరలో ఆయా ప్రాంతాలకు బస్సు సర్వీస్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. నూజివీడు బస్సు స్టాండ్ లో ప్రయాణీకులకు మరిన్ని సదుపాయాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకంపై మంత్రి మాట్లాడుతూ ఈ పథకానికి సంబంధించి విధివిధానాలు




రూపుదిద్దుకుంటున్నాయన్నారు. ఎప్పటి ప్రారంభించాలనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకం ఖచ్చితంగా అమలు చేస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు. అనంతరం నూతనంగా ప్రారంభించిన బస్సును మంత్రి పార్థసారథి స్వయంగా నడిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం

ఏలూరు,మేజర్‌న్యూస్: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ శుక్రవారం స్థానిక జిల్లా కారాగారాన్ని సందర్శించారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారం, నీరు,వైద్య సౌకర్యాల పైన వివరాలను అడిగి తెలుసుకున్నారు, ఖైదీలతో మాట్లాడుతూ ఖైదీల కుటుంబ సభ్యులకు సమస్యలు ఎదురైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని వారికి ఉచిత న్యాయ సహాయం చేస్తారని తెలిపారు. సెప్టెంబర్14వతేదీనఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని రాజీయోగ్యమైన కేసులలో ఫిర్యాదుదారులతో సంప్రదించి కేసుల పరిష్కారానికి ప్రయత్నించవలసినదని సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ ఆర్.వి.స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని శివయ్యకు విశేష పూజలు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి ఉపాలయమైన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఉదయం మాస శివరాత్రి సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము ఆర్జిత సేవ జరిగినది.ఆలయ పూజారి రాఘవ స్వామి క్షేత్ర విశిష్టత గురించి ఇలా తెలిపారు. శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ కొండ మల్లేశ్వర స్వామి వారు ద్వారకా తిరుమల క్షేత్రమునకు క్షేత్ర పాలకులుగా ఉన్నారు.శివ కేశవులు, ఆదిశేషనకు వరమిచ్చిన విధమున పరమశివుడు ఫణాగ్ర భాగమున.శిఖరము భ్రమరాంబ సన్నీహితుడుగా మల్లేశ్వరస్వామిగా తెలిసిన ఈ స్థలం పురాణ ప్రసిద్ధమైన పురాతన దేవాలయం అట్టి ఈ దేవాలయము నందు ప్రతినెల మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించబడుతున్నది. అలాగే ప్రతి నెల ఆరుద్ర నక్షత్రం రోజున శ్రీ స్వామివారి కళ్యాణము జరుగును. భక్తులు నిర్ణీత రుసుము చెల్లించి పాల్గొనవచ్చునన్ని ఆయన తెలిపారు.అలాగే ఆరుద్ర నక్షత్రం రోజున కళ్యాణం జరిపించిన భక్తులకు కండువా, రవిక,ఒక పులిహోర ప్రసాదం ఇవ్వబడును అని ఆలయ సిబ్బంది వివరించారు.

## శాకాంబరి అవతారంలో కనకదుర్గమ్మ



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోనికొప్పర్రు గ్రామంలో గలశ్రీ కనకదుర్గమ్మ వారిని శాకాంబరీ అవతారంలో సిద్ధం చేశారు.ఆషాడ మాసం సందర్భంగా ఈ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో గరగల నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు.

## పోలవరం ప్రాజెక్ట్ పై గళం వినిపించిన ఎంపీ పుట్టా మహేష్



**న్యూఢిల్లీ /ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తికి, అందుకు అవసరమైన నిధుల కేటాయింపునకు సంబంధించి బడ్జెట్ ప్రసంగంలో అచంచలమైన హామీ ఇచ్చినందుకు ఎంపి పుట్టా మహేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఆయన పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రజల తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లకు ఎంపీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రాజెక్టు పురోగతికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ నిబద్ధత నిజంగా అభినందనీయం అని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, నారా చంద్రబాబు నాయుడుల సంయుక్త నాయకత్వంలో పోలవరాన్ని త్వరితగతిన పూర్తి చేయగలమన్న నమ్మకం ఉంది అని ఎంపీ తెలిపారు.ప్రాజెక్ట్ ద్వారా ప్రభావితమైన బాధితుల ప్రయోజనం కోసం మౌలిక సదుపాయాలు ,సహాయ,పునరావాస ప్రాజెక్టులకు సంబంధించి అవసరమైన అన్ని ఆమోదాలను వేగవంతం చేయాలనీ కోరారు.

## లవ్లీ మెన్స్ కలెక్షన్ నూతన వ్యాపార ప్రారంభం



**ఆచంట,మేజర్ న్యూస్ :** పెనుమంచిలి నెహ్రూ నగర్ నందు లవ్లీ మెన్స్ కలెక్షన్ నూతన వ్యాపార ప్రారంభానికి యుపిఎఫ్ సభ్యులు సమక్షంలో ఘనంగా ప్రారంభోత్సవంజరిగింది,లవ్లీమెన్స్ కలెక్షన్ అధినేత సిర్రా బాలాజీ,రాజేష్ మాట్లాడుతూ నూతన వ్యాపారం సేవకుల ప్రార్థన ఆశీర్వాదములతో ప్రారంభించబడింది అని అన్నారు. వ్యాపార అభివృద్ధి చందాలని అన్నారు, పోలీస్ డిపార్ట్మెంట్ వారు,రాజకీయ నాయకులు,దూర ప్రాంతాల నుండి సహితం అనేకమంది తరలివచ్చి స్టోర్స్ ను సందర్శించారు. ఇందు బ్రాండెడ్ ఇంపార్టెంట్ ఫుట్వేర్, నాణ్యత మన్నిక గల ఐటమ్స్‌ను సామాన్య ప్రజలకు సరసమైన ధరలలో లభించుటను బట్టి పలువురు హర్షాన్ని తెలియజేశారు. పెనుమంట్ర మండలం యుపిఎఫ్ సెక్రటరీ బాలు ఎం ప్రదీప్, వైస్ ప్రెసిడెంట్ ఏ థామస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వై డేవిడ్ లవ్లీమెన్స్‌కలెక్షన్స్‌ను సందర్శించి కొరకు ప్రార్థించాగా బంధుమిత్రులతో కలసి ఆనందాన్ని వ్యక్తపరిచారు.